జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శుక్రవారం | 28 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 5



# పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతాచర్యలు




# ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం




- -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- -ఉదయం 10.00 గంటల వరకు 20.35 శాతం పోలింగ్
- -మధ్యాహ్నం 12.00 గంటల వరకు 54.34 శాతం మధ్యాహ్నం 2.00 గంటల వరకు 79.53 శాతం
- -సాయంత్రం 4.00 గంటల వరకు 93.05 శాతం
- -రిక్కాబజార్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో
- -పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్

మిగతా 2 లో..




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

జిల్లాలో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించినట్లు, సాయంత్రం 4.00 గంటల వరకు 93.05 శాతం పోలింగ్ నమోదు అయిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రిక్కా బజార్ హైస్కూల్ లో ఉన్న టీచర్స్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ శాసన మండలిలో టీచర్స్ స్థానాల ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన 24 పోలింగ్ కేంద్రాలలో టీచర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్ ట్లు తెలిపారు. జిల్లాలో 4089 మంది టీచర్ ఓటర్స్ ఉన్నారని, ఉదయం 8.00 గంటల నుంచి ఉదయం 10.00 గంటల వం-కు 20.35 శాతం, మధ్యాహ్నం 12.00 గంటల వరకు 54.34 శాతం, మధ్యాహ్నం 2.00 గంటల వరకు 79.53 శాతం, సాయంత్రం 4.00 గంటలకు 93.05 శాతం పోలింగ్ నమోదు అయిందని






తెలిపారు. సాయంత్రం 4.00 గంటల వరకు టీచర్స్ ఎన్నికలలో 3805 మంది ఓటు వేయగా, అందులో 2218 మంది పురుష ఓటర్లు, 1587మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత నల్గొండలో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కోసం అవసరమైన బందోబస్తు, ఏర్పాట్లు పోలీసులు కట్టుదిట్టంగా చేశారని, పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ అన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

- -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- -పరీక్షలలో మెరుగైన ఫలితాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి
- -ప్రతి రోజూ కనీసం ఒక గంట సేపు క్రీడల్లో పాల్గొనాలి
- -విద్యార్థులు పౌష్టికాహారం మాత్రమే తీసుకోవాలి
- -ఏన్కూరు మండలం తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, లక్ష్య సాధన దిశగా పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఏన్కూరు మండలం తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేశారు. రెసిడెన్షియల్ పాఠశాలలో డార్మెంటరీ, హాల్, కిచెన్, భోజనశాల,

మిగతా 2 లో..



# కరుణగిరిలో ప్రారంభమైన కరుణగిరి యాత్ర మహోత్సవాలు

## ప్రారంభించిన ఖమ్మం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

గురువారం కరుణగిరిలో ప్రారంభమైన కరుణ గిరి యాత్ర మహొత్సవాలలో పాల్గొన్న పలువురు చర్చి ఫాదర్లు వికారి జనరల్ తప్పట శౌరీ, ప్రోక్రటర్ ,ఐసాక్ కరుణగిరి డైరెక్టర్ వరప్రసాద రాజు. పాల్గొన్న వేలాది భక్తులు సంఘ పెద్దలు కరుణగిరి కమిటీ సభ్యులు. ఈనాటి నుండి మూడు రోజులు జరగనున్న ప్రత్యేక ప్రార్ధన

మిగతా 2 లో..

# పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతాచర్యలు

## పోలింగ్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్..

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఖమ్మం జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతుందని, పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నగరంలోని రిక్కబజార్ స్కూల్ జరుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు పోలింగ్ కేంద్రాల్లో రద్దీ ఎక్కువగా ఉండకుండా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. పోలింగ్ ముగిసిన ఆనంతరం ఈవీఎం లను స్ట్రాంగ్ రూంలకు సురక్షితంగా తరలించే విధంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఖమ్మం జిల్లాలో 7 గురు ఏసీపీలు, 16 మంది సీఐలు, 25 మంది ఎస్సైలు 470 పోలీస్ సిబ్బంది ఎన్నికల బందోబస్తుకు విధులు నిర్వహిస్తున్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి





ప్రహరీ గోడ, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. రాబోయే ఇంటర్, 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులు ఎలా సన్నద్ధమవుతున్నారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి గదిలోకి వెళ్లి, విద్యార్థులను పరీక్షల సన్నద్ధత పై చైతన్యపరిచారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థులతో మాట్లాడుతూ మన జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేలా లక్ష్యాలను పెట్టుకోవాలని, భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు కృషి చేయాలని అన్నారు.

రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు. మనం వీక్ గా ఉన్న సబ్జెక్టుపై శ్రద్ధ పెట్టాలని, గతంలో జరిగిన పరీక్షల ప్రశ్నా పత్రాలను పరిశీలించి రెగ్యులర్ గా వచ్చే ప్రశ్నలకు సంపూర్ణంగా సిద్ధం కావాలని అన్నారు.

రాబోయే నెల రోజులపాటు విద్యార్థులు సెల్ ఫోన్, టీవీ లకు దూరంగా ఉండాలని, పూర్తి సమయం పరీక్షలకు సిద్ధమయ్యేందుకే కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు ఉదయం సమయం లేచి చదువుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో ఉదయం అల్పాహారం నుండి మధ్యాహ్నా, రాత్రి భోజనం, స్నాక్స్ ఇస్తున్నది, ఎలా ఉంది రుచికరంగా ఉంటుందా అడిగి తెలుసుకున్నారు. కరివేపాకు పారవేయకుండా భోజనంతోపాటు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.

విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా కనీసం ఒక గంట సమయం క్రీడలకు కేటాయించాలని, క్రీడలు ఆడటం వల్ల మనకు ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. క్రికెట్, ఫుట్ బాల్, బ్యాట్మెంటన్, వాలీబాల్ క్రీడలు ఆడేందుకు అవసరమైన కిట్లను శుక్రవారం వరకు గురుకులానికి అందజేయడం జరుగుతుందని అన్నారు. విద్యలో రెగ్యులర్ గా మనం వృద్ధిని సాధించాల్సి ఉంటుందని, మనతో మనం పోటీపడుతూ మన ఉన్నతికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. మనం చేయగలం అనే ధైర్యం ఉండాలని, ఇదే మనలను ముందుకు తీసుకెళుతుందని అన్నారు. భయాన్ని జయించాలని, ఇందుకు ముందస్తు సన్నద్ధత, సానుకూల దృక్పథం ఉంటే భయం ఉండదని అన్నారు.

రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల అంతా కలియ తిరిగి తెలంగాణ కావాల్సిన సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్ బ్లాక్స్, 2 హాల్స్, గ్యాప్స్ ఉన్న ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస రెడ్డి, ఏన్కూరు మండల తహసీల్దార్ శేషగిరి రావు, ఎంపిడివో రమేష్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# నేటి నుంచి ప్రారంభం కానున్న వాలీబాల్ టోర్నమెంట్.

కారేపల్లి,ఫిబ్రవరి 27,ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి గ్రామ యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల వాలీబాల్ టోర్నమెంట్ నేడు శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు టోర్నీ నిర్వాహక కమిటీ తెలిపారు.మహాశివరాత్రి,వీరభద్ర స్వామి పండుగ సందర్భంగా మూడు రోజులపాటు ఈ టోర్నీలు నిర్వహించడం జరుగుతుందని పూనం శివారం అన్నారు.మొదటి బహుమతి 20 వేలు రెండవ బహుమతి 16 వేలు మూడవ బహుమతి 12 వేలు నాలుగవ బహుమతి 10 వేలు ఐదవ బహుమతి 8 వేలు ఆరవ బహుమతి 6 వేల రూపాయలు గెలుపొందిన జట్లకు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఏ గ్రామానికి చెందిన క్రీడాకారుడు ఆ యొక్క గ్రామ టీంలో మాత్రమే ఆడాలని ప్రతి క్రీడాకారుడు ఆధార్ కార్డు సమర్పించాల్సి ఉంటుందన్నారు.ఎంట్రీ ఫీజు 500 రూపాయలు చెల్లించాలని,క్రీడలో తుది నిర్ణయం అంపైర్ కు మాత్రమే ఉంటుందని తెలిపారు.ఈ టోర్నీకి సంబంధించి వివరాలకై శివరాం(7396752332) పృధ్వి(8688813107) నెంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు.



## కరుణగిరిలో ప్రారంభమైన కరుణగిరి

# యాత్ర మహోత్సవాలు





సమావేశాలు ప్రసంగించనున్న అంతర్జాతీయ సువార్తికులు ఫాదర్ బెన్నీ బృందం.ఈరోజు కరుణగిరిలో ఘనంగా అలంకరించిన ప్రాంగణములు దేవుని యొక్క వివిధ సూక్తుల తో ప్రత్యేక ఆకర్షణ అలంకరణంగా ఏర్పాటు చేయబడ్డ కరుణగిరి ప్రధాన ద్వారం వద్ద ఉన్న జయస్తంభం వద్ద ఉ త్సవాలను బిషప్ ప్రారంభించినారు అనేకమంది భక్తులు హాజరయ్యే ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మట్టా.

**సత్తుపల్లి ఫిబ్రవరి27 ప్రజా జ్యోతి.**

పట్టణంలోని విద్యానగర్ రోడ్ లో గల బజ్జూరి వెంకటేశ్వరరావు వారి కుమార్తె అపూర్వ, వివేకానంద వివాహ ఇటీవల జరిగింది. సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం నూతన వధూవరులకు,నూతన వస్త్రాలు బహుకరించి ఆశీర్వదించారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మట్టా చెన్నారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,గంట్ర విజయ సారధి రెడ్డి, దూదిపాల రాంబాబు,రఫీ, గంట్ర విజయ సారధి రెడ్డి,డి ఎన్ చారి,కంటే నాగలక్ష్మి, తోట సుజలా రాణి తదితరులు ఉన్నారు.



## ఆకట్టుకున్న కాంగ్రెస్ నేత వడ్డే రామారావు మనవరాలు నృత్య కళా ప్రదర్శన..

### వేయి స్తంభాల గుడిలో భరతనాట్యం చేసిన చిన్నారి లిఖితసాయిశ్రీ..





**తల్లాడ, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి న్యూస్):**
లిఖమ్మంజిల్లా తల్లాడ మండలంలోని కలకోడిమ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత వడ్డే రామారావు మనవరాలు భరతనాట్యంలో అదరగొట్టింది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వరంగల్ లోని వేయి స్తంభాల గుడి వద్ద భరతనాట్యం ప్రదర్శించడంతో ఎంతో ఆకట్టుకొని బహుమతి సాధించింది. రామారావు కూతురు నిహారిక, కృష్ణారావు దంపతుల కుమార్తె లిఖిత సాయి శ్రీ ఖమ్మంలోని ప్రైవేట్ స్కూల్లో చదువుతోంది. చిన్ననాటి నుండి భరతనాట్యంలో తనదైన శైలిలో ఎంతగానో రాణిస్తుంది. పండగ సందర్భంగా వరంగల్ లో ప్రదర్శనకు ఎంపిక కావడంతో ఆ చిన్నారి అక్కడ ప్రదర్శించిన భరతనాట్యం సభికులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా చిన్నారిని ప్రముఖులు అభినందించి బహుమతులను పంపిణీ చేశారు. చిన్నారి నృత్యాన్ని తాత, అమ్మమ్మతో పాటు తల్లిదండ్రులు కుటుంబ సభ్యులందరూ ప్రదర్శనను తిలకించారు. చిన్నతనంలోనే మంచి కళాభినయంతో ప్రదర్శించడం పట్ల ప్రముఖులతోపాటు పలువురు అభినందనలు చిన్నారిని అభినందించారు. జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు కూడా చిన్నారిని అభినందనలు తెలిపారు.

## తుడుందెబ్బ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

**ఆదివాసుల హక్కుల సాధన కోసం ఐక్య ఉద్యమాలు నిర్మించాలి.**
**తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు బచ్చలి వేంకటేశ్వర్లు.**




**కారేపల్లి, ఫిబ్రవరి 27, ప్రజా జ్యోతి:**
ఆదివాసీ హక్కుల పోరాట సమితి ( తుడుందెబ్బ ) జిల్లా కమిటీ సమావేశం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో గురువారం తుడుందెబ్బ ఆఫీసులో జరిగింది. ఈ సమావేశం లో జిల్లా లో గల భూ సమస్యలు, ఆదివాసీలపై జరుగుతున్న దాడులపై చర్చించినారు, అనంతరం జిల్లా అధ్యక్షులు బచ్చలి వేంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏప్రిల్ 7,8,9 న తుడుందెబ్బ రాష్ట్ర మహా సభలు కోమరం భీం పోరాట గడ్డ జోడెన్ ఘాట్ లో జరగనున్నట్లు తెలిపారు. ఈ సభకు జిల్లా నుండి ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. తుడుందెబ్బ సంఘాన్ని బలోపేతం చేయడానికి జిల్లా మండల నాయకులు కృషిచేయాలని,1/70, పీసా చట్టం, 5%ష్ట్ర% షెడ్యూల్ లో 100 శాతం రిజర్వేషన్లు,%+టా అశీ% -3,అటవీ హక్కులు చట్టాలను అమలు దిశగా భూ సమస్యలు హక్కులు పరిష్కారం కోసం ఉద్యమించాలని , త్వరలో జిల్లాలో అన్ని మండల కమిటీలు పూర్తి చేయాలని జిల్లా కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్తీ రాంప్రసాద్ ,జిల్లా ప్రచార కార్యదర్శి దోమల రవి,మండల కార్యదర్శి ఈసం భాస్కర్,మండల నాయకులు కల్తీ పాండు, గలిగ రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్టుకు గొడ్డలి వేటు

**చెట్లు నరకడంపై గ్రామస్తుల ఆగ్రహం**
**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కార్యదర్శి రాజు**

**కల్లూరు ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి):**
ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి హరితహారం పేరుతో గ్రామాల్లో పట్నాల్లో పల్లె ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకుంటుంది అయితే కొందరు అక్రమార్కులు స్వార్థపూరితమైన ఆలోచనలతో ఉన్న చెట్లని నరకడం తీవ్ర ఆగ్రహానికి లోను చేస్తుంది ఏకంగా ప్రభుత్వ కార్యాలయంలోనే ఇలా జరగటం ఒకింత ఆశ్చర్యానికి గురి చేస్తుందని ఇది గ్రామమేనా,ఎవడికి ఇష్టం వచ్చినట్లు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని అడిగే నాథుడు లేడనా అనే చర్చ గ్రామంలో మొదలైంది ఆ ఊరే పేరువంచ గ్రామం ఆ వివరాలు ఒకసారి పరిశీలిద్దాం...!
ఖమ్మం జిల్లా కల్లూరు మండల పరిధిలో పేరువంచ గ్రామపంచాయతీ కార్యాలయంలో పట్టపగలే గుర్తుతెలియని వ్యక్తులు కొందరు 30 సంవత్సరాల పెద్ద చెట్లను నరికి ఎత్తుకుపోయిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి హరితహారం పేరుతో మొక్కలు నాటిస్తుంటే ఉన్న మొక్కలు నరకటం ఏమిటని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కీసర రవీందర్ రెడ్డి మెంతుల అనిల్ ప్రశ్నించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏ సభలు సమావేశంలు పెట్టుకున్న చక్కటి నీడ నిచ్చే చెట్లు ఉండటం చాలా సంతోషం. కాసులకు కక్కుర్తి పడి ఆ సంతోషం వద్దనుకున్నారు ప్రబుద్ధులు. ఏకంగా గ్రామపంచాయతీ కార్యాలయంలోనే మొక్కలు నరకడం పై గ్రామస్తులందరూ కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైతే చెట్లలను నరికారో దాని వెనుకున్న సూత్రధారులు ఎంతటి వారైనా చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఎందుకు నరకాల్సి వచ్చింది ఎవరి ప్రమేయంతో నరికారు దీని వెనక ఎవరున్నారు అన్న దానిపై గ్రామస్తులు ఆరాతీస్తున్నారు. నడి ఊర్లో పట్టపగలే గ్రామపంచాయతీలో ఇట్లాంటి దారుణాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఇంకా ఏమైనా చేయటానికి వెనకాడరని దీన్ని మొగ్గలోనే తుంచి వేయాలని ఆలోచనతో గ్రామస్తులు అందరూ కూడా నడుం బిగించినట్లు తెలుస్తోంది. గతంలో ఎప్పుడు ఇలాంటివి జరగలేదు దీనికి అడ్డుకట్ట వేయకపోతే అడ్డు అదుపు లేకుండా కొత్త సాంప్రదాయానికి తెర తీసే అవకాశం ఉందని తీవ్రంగా మండిపడ్డారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఒకరు ముగ్గు వెంకటాపురం నకు చెందిన వారని ఒకరు ముత్తగూడెం నకు చెందిన వ్యక్తి చెట్లను నరికినట్లు తెలిపారు. అయితే వీరు ఎవరు చెపితే నరికారో వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తే నిజా నిజాలు బయటపడే అవకాశం ఉన్నట్టు గ్రామస్తులు చెప్పారు.

**గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజు ను వివరణ కోరగా...**

గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో చెట్లు యొక్క కొమ్మలు రామాలయం ప్రహరీ గోడ నిర్మాణానికి,గంగుల సీతారావమ్మ ఇంటి పైకి వెళ్ళిన కొమ్మలను తొలగించాలని వారు దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఈ నెల 20న మా సిబ్బందితో దగ్గర ఉండి అడ్డుగా వచ్చిన కొమ్మలను తొలగించడం జరిగిందని తెలిపారు. ఈనెల 21వ తేదీన నేను సెలవులో ఉండగా మాకు తెలియకుండా గ్రామపంచాయతీ సిబ్బంది ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చెట్లను నరికి వాటిని ఎత్తుకెళ్లినారు. మరుసటి రోజు నేను ఆఫీసుకు వచ్చి చూడగా చెట్లు పూర్తిగా తొలగించబడిన విషయం మా సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ విషయంపై ఎంపీడీవో కు సమాచారం ఇవ్వడంతో వారి ఆదేశాలతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఈ నెల 22 న ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. చెట్లు నరికిన వ్యక్తులను గుర్తించి విచారణ జరిపి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని కోరానని అన్నారు.



## గంగుల జగదాంబను పరామర్శించిన ఎమ్మెల్యే మట్టా.




**సత్తుపల్లి ఫిబ్రవరి27 ప్రజా జ్యోతి.**
పట్టణంలోని విద్యానగర్ రోడ్ లో గల రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు గంగుల బాబు వారి సతీమణి జగదాంబ అనారోగ్యంతో ఉన్నారు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం వారి స్వగృహానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి, స్థితిగతులను తెలుసుకొని పలు సూచనలు,సలహాలు తెలియచేశారు. ఆమె వెంట గంగుల మోహన్,మాజీ వార్డ్ కౌన్సిలర్లు కంటే నాగలక్ష్మి, దూదిపాళ్ల రాంబాబు, తోట సుజలా రాణి, అజయ్ తదితరులు ఉన్నారు.

## ఎంపీ వద్దిరాజు తిరుపతిలో శ్రీవెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి కలి యుగ ఇష్ట దైవం తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శి ంచారు. ఎంపీ రవిచంద్ర - విజయలక్ష్మీ పుణ్య దంపతులు గురువారం ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకుని గోత్ర నామాలు, భక్తిప్రపత్తులతో ప్రత్యేక పూజలు చేశారు, కొబ్బరికాయలు కొట్టారు. వేద పండితులు ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించి, ఆశీర్వచనాలు పలికి దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే,వారు పద్మావతి, అలివేలు మంగతాయారు అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

**తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలి: ఎంపీ రవిచంద్ర**
తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో, ప్రజలు సుఖ సంతోషాలతో, సుభిక్షంగా వర్ధిల్లాలి అని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శ్రీవెంకటేశ్వర స్వామిని ప్రార్థించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు,జనహృదయ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్లు జీవించాలని, తిరిగి అధికారంలోకి రావాలని ఎంపీ వద్దిరాజు శ్రీవెంకటేశ్వర స్వామి తో పాటు పద్మావతి, అలివేలు మంగతాయారు అమ్మ వార్లను వేడుకున్నారు.

## టీచర్స్ ఎం ఎల్ సి అభ్యర్థి గాల్ రెడ్డి.హర్షవర్ధన్ రెడ్డి విజయం కోసం కృషి చేస్తున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
ఎదులాపురం మున్సిపాలిటీ,జలగం నగర్ జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ నందు జరుగుతున్న టీచర్స్ ఎం ఎల్ సి ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి వరంగల్,ఖమ్మం,నల్గొండ జిల్లాల టీచర్స్ అభ్యర్థి గాల్ రెడ్డి.హర్షవర్ధన్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ గురువారం జరుగుతున్నటు వంటి ఎన్నికల సందర్భంగా మంచి మనిషి, మృదు స్వభావి, టీచర్స్ పట్ల,వారి సమస్యల పట్ల పోరాడిన మంచి వ్యక్తి ని గెలిపించుకోవాలని టీచర్స్ నీ విజ్ఞప్తి చేస్తూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ శంకర్ నాయక్,రఫీ,వెంకటేశ్వర్లు,రమణ మున్సిపల్ నాయకులు సంగయ్య,ఖాజా మియా,శేష్ రెడ్డి,అశోక్,జాని తదితరులు ఉన్నారు.



# క్వింటాళ్ల మిర్చి రూ.25,000 ప్రకటించాలి.

**ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి.**
**ప్రభుత్వమే కొనుగోలు చేయాలని**
**అఖిల పక్షం డిమాండ్.**
**ఎమ్మెల్యే క్యాంప్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం.**



**కూసుమంచి ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**

ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని మిర్చికి కనీసం ధర ప్రభుత్వమే ప్రకటించాలని అఖిలపక్ష రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు ఇంచార్జీ శ్రీనివాస్ రెడ్డికి అఖిలపక్ష రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మిర్చి సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఒకవైపు వైరస్, తెగుళ్లు, నల్లి , తదితర పంట తెగుళ్ల మూలంగా దిగుబడులు ఘనంగా తగ్గాయని, గత సీజన్ ప్రారంభంలో ధర క్వింటాకు రూ .23,000 ఉంటే, 2024 -25 సీజన్ ప్రారంభంలో రూ 13,000 కూడా లేదు. ఈ పరిస్థితుల్లో రైతులను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం నాఫైడ్- మార్క్ ఫైడ్ మిర్చి కొనుగోలు చేయాలని, రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలానే మార్చి 3న అఖిలపక్ష రైతుసంఘం ఆధ్వర్యంలో మిర్చి రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే మిర్చి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాజశేఖర్, బిక్కసాని గంగాధర్, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షుడు బజ్జూరి వెంకట్రామిరెడ్డి,జిల్లా నాయకులు చెరుకుపల్లి వీరన్న, ఏఐకేఎస్ జిల్లా నాయకులు జి. మల్లేష్, పాల్గొన్నారు

# మునీశ్వరుడి ఆలయంలో ప్రత్యేక పూజలు పాల్గొన్న తుంబూరి. దయాకర్ రెడ్డి



**కూసుమంచి ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**

కూసుమంచి మండలంలోని హీర మాల్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని బురెని గుట్ట తండా గట్టు పైన శ్రీ మునీశ్వరుడి ఆలయాన్ని ఈరోజు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కూసుమంచి మంత్రి క్యాంప కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మునీశ్వరుడి ఆలయాన్ని మహాశివరాత్రి సందర్భంగా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్ నాయక్, జూకూరి గోపాలరావు , మాజీ సర్పంచులు చాట్ల పరుశురాం మూడు కోట్లు నాయక్, రవి, శివ, నాగేశ్వరరావు శ్రీను, రామచంద్రనాయక్, గన్యా నాయక్, తండా పెద్దలు మహిళలు యువకులు భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాచెర్ల శర్మ డబుల్స్ టైటిల్ గెలుచుకున్నారు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ %ూ×ూ ?%2.5 లక్షల పురుషుల ర్యాంకింగ్ టోర్నమెంట్ 2025లో పురుషుల డబుల్స్ ఫైనల్ ఉత్కంఠభరితంగా ముగిసింది. ఈ పోటీలో తీర్థ శశాంక్ మాచెర్ల (%ూ%) మరియు అతర్వ శర్మ (%వీఎ%) జంట, వంశ్ బిష్ట్ (%ఖూ%),దేవాసిస్ సాహూ (%ాణ%) జంటపై నేరుగా 6-4, 6-4 తేడాతో విజయం సాధించారు.
ఈ హై-స్టేక్ మ్యాచ్‌కు మరింత ప్రాముఖ్యతను తీసుకురావడానికి ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఐపీస్ చేతుల మీదుగా ప్రత్యేక టాస్ నిర్వహించబడింది.బహుమతి ప్రదానోత్సవంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఐఏఎస్ పాల్గొని విజేతలకు, ఫైనలిస్టులకు ట్రోఫీలను అందజేశారు. అలాగే, టోర్నమెంట్ స్పాన్సర్ చల్లపల్లి శ్రీనివాస్ రావు, టోర్నమెంట్ డైరెక్టర్ డా. కాసినేని అనిల్ కుమార్, ఖమ్మం డిస్ట్రిక్ట్ టెన్నిస్ అసోసియేషన్ సభ్యులు, చల్లపల్లి కుటుంబ సభ్యులు, ఇతర,అతిథులు హాజరయ్యారు.
పురుషుల డబుల్స్ ఫైనల్ ఫలితాలు:
తీర్థ శశాంక్ మాచెర్ల (%ూ%) / అతర్వ శర్మ (%వీఎ) ౖ% వంశ్ బిష్ట్ (%ఖూ%) / దేవాసిస్ సాహూ (%ాణ) 6-4, 6-4.
%టోర్నమెంట్ ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో, నేడు ఉదయం 9:30 గంటలకు జరగనున్న పురుషుల సింగిల్స్ ఫైనల్ మరొక ఆసక్తికరమైన పోటీగా ఉండనుంది.

# గాయపడిన ఆడెపు వీరబాబు కి ఆర్థిక సహాయం



**కూసుమంచి ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఓ పేద యువకుడు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆఫీస్ బాయ్ గా పని చేసినటువంటి ఆడెపు వీరబాబు కి కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి 10,000వేల రూపాయలు, నెలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి 2,000 రూపాయలు, ముద్దిరెడ్డి శ్రీనివాసరెడ్డి 2000 రూపాయలుఆర్థిక సహాయం అందించారు. ఉడతల గూడెం గ్రామానికి చెందిన ఆడెపు వీరబాబు అనే వ్యక్తి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. కూసుమంచి మంత్రి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి.భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆడెపు వీరబాబు కివైద్య చికిత్స నిమిత్తం రూ.15 వేలఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బారి వీరభద్రం, సీహెచ్ సత్యనారాయణ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# యువతి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు



**పెనుబల్లి, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం కుప్పనకుంట్ల గ్రామానికి చెందిన కావిటి తేజస్విని (తండ్రి సత్యనారాయణ) అనే యువతి 2020 సంవత్సరంలో లంకపల్లి గ్రామ శివారులో హత్యకు గురైంది. యువతి హత్య కేసులో సత్తుపల్లికి చెందిన నిందితుడైన బోల్లేడు నితిన్ (20) కు జీవిత ఖైదు తో పాటు పది వేల రూపాయల జరిమానా విధిస్తూ గురువారం సత్తుపల్లి నాల్గవ అడల్ట్ మేజిస్ట్రేట్ శ్రీ యం. శ్రీనివాస్ తీర్పును వెల్లడించారని సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తలింగయ్య తెలిపారు. 2020 సంవత్సరంలో పెనుబల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన యువతి హత్య కేసును అప్పటి అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేసి చార్జ్‌షిట్‌ను సమర్పించగా వాదోపవాదనలు విన్న న్యాయాధికారి శిక్షణ ఖరారు చేశారు. ఈ కేసులో నిందితుడికి శిక్షపడే విధంగా పని చేసిన అప్పటి సిఐలు సురేష్ కుమార్, రవికుమార్, కరుణకర్, ఎస్సై నాగరాజు, ప్రస్తుత సిఐ మత్తు లింగయ్య, పెనుబల్లి ఎస్సై వెంకటేశ్, ఏ పీపీ అబ్దుల్ బాషా, కోర్టు కానిస్టేబుల్ గిరి లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.



## ఎమ్మెల్యే రాగమయికి వివాహ పత్రికను అందించిన నాయకులు..



**తల్లాడ, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి న్యూస్):**

తల్లాడ మండలంలోని గోపాలపేట గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ చల్లగుండ్ల కృష్ణ కూతురు వివాహం మార్చి ఒకటో తేదీన జరగనుంది. ఈ సందర్భంగా వివాహ పత్రికను గురువారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానందుకు అందించారు. సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వివాహ పత్రిక అందించి వివాహానికి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి., గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, తెలుగుదేశం పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య ఉన్నారు.